
షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 22 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 22 january 2025 PAGES : 8 PRICE : 5/-



## మహాకుంభ్‌కు మోదీ..

- మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి
- ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న
- ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

## రంగం ఏదైనా విజయం

# భారతీయులదే


- వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు
- గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా ఉంది
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ విధానం
- గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్ రంగంలో అగ్రగామిని చేస్తాం
- దావోస్ సీఐఐ సెషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు ఏపీ అనుకూలం
- దావోస్‌లో పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- అర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీమిత్తల్‌తో సీఎం చంద్రబాబు బృంధం భేటీ
- అనకాపల్లిలో గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్‌కు అంగీకారం



దావోస్

వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని..., ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. - మిగతా3లో

## తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు




ఒంగోలు

ఏపీలో నామినేటెడ్ పదవులు మళ్లీ తెరపైకి వచ్చాయి. నామినేటెడ్ పదవులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ క్యాడర్ కూడ అదే తరహాలో త్వరగా పదవులను భర్తీ చేయాలని కోరుకుంటున్నారు. ఈ దశలో సీఎం చంద్రబాబు తన నివాసంలో పార్టీ ప్రధాన నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అసలు చర్చ ఎలా సాగిందంటే..రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా ఉంది. అంతేకాదు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు కూడ ఆయా జిల్లాల అద్యక్షులను, మంత్రులను, ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తలను అభినందిస్తూ ట్వీట్ కూడ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 1,00,52,598 దాటడం ఎంతో గర్వకారణమని, రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డుగా చంద్రబాబు అన్నారుకార్యకర్తల కష్టమే ఈ ఫలితం. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత. కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్ధమానమై - మిగతా3లో



## టర్కీ అగ్నిప్రమాదం

- 66కు పెరిగిన మృతుల సంఖ్య
- క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది
- ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా

## గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కుట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్
- డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి

## వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




- కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి
- ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్
- ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది
- కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం

# పేదవాడికి స్వంత ఇల్లు కట్టిస్తాం

- మార్చిలో లక్ష ఇళ్ళు పూర్తిచేసి, లబ్దిదారులకు గృహప్రవేశాలకు ఇళ్ల తాళాలు అందిస్తాం
- ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేకపోయిన వైసీపీ
- మార్చి లో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారు
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి




ఏలూరు/అమరావతి

రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ పేదవానికి ఇల్లు అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, మార్చి లో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుగుకున్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, త్రాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లేఔట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు స్వంత గృహం అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉన్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. - మిగతా3లో



## మాజీ మంత్రి బొత్సకు ఆ విషయం కూడా తెలియదా

హోంమంత్రి అనిత విసుర్లు

వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు

అశ్లీలతకు తావివ్వలేదు

సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదు

విజయనగరం:

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలియవని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, శాసనసభ్యులతో ఇవాళ(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు. అశ్లీలతకు తావివ్వలేదని చెప్పారు. సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదని... ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పలు మంత్రి పదవుల్లో - మిగతా3లో

# రంగం ఏదైనా విజయం భారతీయులదే

-మొదటిపేజీ తరువాయి

సరైన సమయంలో సరైన ప్రధాని :"25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది... కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు." అని చంద్రబాబు అన్నారు. నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.



### పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు ఏపీ అనుకూలం

దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్‌తో కూడిన బృందం ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు పెట్టుబడులకు లోకేశ్ ఆహ్వానించారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని తెలిపారు. ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రణాళికాబద్ధమైన 83.3 ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వ మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని లోకేశ్ వివరించారు. భావనపాడు%–%మూలపేట ప్రాంతం తయారీ, ఆర్అండ్‌డీ, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అసమానమైన అవకాశాలు కలిగి ఉందని లోకేశ్ చెప్పారు. హెచ్‌పీసీఎల్%–%మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో భారత్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 ఎగి సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. 2 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం లక్ష్మీమిత్తల్ మాట్లాడుతూ ఆర్సెలార్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జేవీ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటు ప్రక్రియను ఏపీలో ప్రారంభించామని గుర్తుచేశారు. అనకాపల్లి సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారత్‌లో గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం ఉన్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు అనకాపల్లిలో ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్‌కు నిరంతరాయ పునరుత్పాదక విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. దీనివల్ల ఏటా కార్బన్ ఉద్గారాలను 1.5 మిలియన్ టన్నులు తగ్గించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. అనకాపల్లిలో ఏర్పాటయ్యే ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు అన్నారు. అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా అది నిలుస్తుందని చెప్పారు. లక్ష్మీ మిత్తల్‌తో భేటీ అనంతరం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. లక్ష్మీమిత్తల్, సీఈవో ఆదిత్య మిత్తల్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్‌కు వారు అంగీకారం తెలిపారని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాల్ లాబీలో నెట్ వర్కింగ్ డిన్నర్‌కు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు పాల్గొని పారిశ్రామిక వేత్తలతో చర్చించారు.

# 116పేదవాడికి స్వంత ఇల్లు కట్టిస్తాం

-మొదటిపేజీ తరువాయి

మార్చ్ లోగా రాష్ట్రంలో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులకు తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టనున్నారన్నారు. పోణంగి లేఔట్ లో 7035 గృహాలకు గాను, 5667 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగిందని, 875 ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ, లబ్ధిదారులు గృహప్రవేశాలకు అనుగుణంగా గృహాలు సిద్ధం చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. లేఔట్ లో పనుల నిమిత్తం ఇసుక కొరత లేకుండా వారం రోజుల్లో లేఔట్ లో స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. 80 శాతానికిపైగా నిర్మాణపనులు పూర్తయిన గృహాలను పూర్తిచేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోణంగి లేఔట్ లో మార్చ్ నాటికి రెండు వేల గృహాలు సిద్ధంచేయాలని మంత్రి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. లేఔట్లలోని గృహాలకు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తికావడంతో అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు.ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచే అంశాన్ని, అదే విధంగా ఎస్.సి., ఎస్టీలకు గృహ నిర్మాణానికి 50 వేలు, 75 వేల రూపాయలు అదనంగా అందించే విషయాన్నీ ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 2026, డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని, లేనియెడల గృహ మంజూరు రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు తమ గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి తెలిపారు.




### రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేకపోయిన వైసీపీ : మంత్రి కొలుసు పార్థసారథి

వైసీపీ హయాంలో ఆ పార్టీకి 21 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేక పోయారని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసి సొంత ప్రయోజనాల కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టారని మంగళవారం మీడియా సమావేశంలో విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కూటమి ప్రభుత్వం అద్భుత విజయాలు సాధించిందని వెల్లడించారు. ముఖ్యంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడేందుకు కేంద్రం రూ. 11 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆంధ్రు పోరాటంతో ఏర్పడిన విశాఖ ఉక్కు , దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ, ప్లాంట్ కార్మికుల సుదీర్ఘ పోరాటాలు ఫలించాయని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పూర్తికి కేంద్రంలోని ఎన్డీయే అన్ని విధాలా సిద్ధంగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి బొత్సకు ఆ విషయం కూడా తెలియదా..



-మొదటిపేజీ తరువాయి

కొనసాగిన బొత్సకు ముద్దాయికి, సాక్షికి తేడా తెలియకపోవటం బాధాకరమని చెప్పారు. రామతీర్థంలోని రాముని విగ్రహ ధ్వంసం కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తికి సహకరిస్తే బొత్స వ్యాఖ్యల్లో వారి అవగాహన రాహిత్యం బయటపడిందని విమర్శించారు. కోటి సభ్యత్వాల స్ఫూర్తితో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. టీడీపీకి బలం, బలగం కార్యకర్తలేనని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు

-మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం వర్థిల్లుతోందని, ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేష్ ను ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు.అయితే ఏపీ కేబినెట్ భేటీ అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ మంత్రులు, ఎంపీలు, జోనల్ కోఆర్డినేటర్లతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. 7 నెలల పాలనా వ్యవహారాలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు, పెట్టుబడులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, మెంబర్‌షిప్ కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజా స్పందన వంటి అంశాలపై నేతలతో చర్చించారు. అలాగే నామినేటెడ్ పదవుల భర్తీపై సైతం సుదీర్ఘ చర్చ సాగింది.సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీ చేస్తామని, పార్టీని నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదంటూ చంద్రబాబు హామీ ఇచ్చారట. మంత్రులు, ఎంపీలు ఎప్పటికప్పుడు కార్యకర్తలను సమన్వయం చేసుకునే దిశగా కార్యాచరణ తయారీకి కూడ సిద్దం కావాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు జనంలోకి తీసుకువెళ్లే విధంగా మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తుండగా, ఆశావాహుల్లో మళ్లీ ఆశలు పుంజుకున్నాయి. అంతేకాకుండా జనసేన పార్టీలో సైతం నామినేటెడ్ పదవులు ఆశించేవారు కూడ తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

## జగన్ జన్నాల్లోకి వచ్చేది ఎప్పుడు

**నెల్లూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ జనవరి మూడో వారం నుంచి జిల్లాల పర్యటనలు చేస్తానంటూ ఆర్భాటంగా ప్రకటించారు. కానీ ఇంత వరకూ జగన్ దానికి సంబంధించిన అప్ డేట్ ఇవ్వలేదు. జగన్ ఇంకా లండన్ లోనే ఉన్నారు. ఆయన వచ్చి ఎప్పుడు జిల్లాల పర్యటనలు చేస్తారన్న దానిపై నేతలకు కూడా క్లారిటీ లేదు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఎనిమిది నెలలు దాటుతుంది. అయితే ఈ ఎనిమిది నెలల కాలంలో కీలక నేతలు పార్టీని వీడి పోయారు. జగన్ బాగా నమ్మి దగ్గర తీసిన వ్యక్తులే దూరమయ్యారు. బాలినేని శ్రీనివాసులురెడ్డి, సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య ఇలా ఒక్కరేమిటి నిన్నటి నిన్న పార్టీ అధికార ప్రతినిధి రవిచంద్రారెడ్డి కూడా పార్టీని వీడారు.. జగన్ తాడేపల్లి ఇంట్లోనో, బెంగళూరులోనో ఉంటే ఇక నేతలు మిగలరన్నది పార్టీ నేతల అభిప్రాయం. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అనేక మంది నేతలు వెళ్లిపోతున్నా వారిని పట్టించుకోలేదు. అవంతి శ్రీనివాసరావు, ఆళ్లనాని, గ్రంధి శ్రీనివాస్ లు పార్టీని వదిలి వెళుతున్నా పట్టించుకోలేదు. తర్వాత నేతలకు తాను అవకాశం ఇవ్వాలని జగన్ భావించి ఉండవచ్చు. కానీ ఆ స్థాయి నేతలు వైసీపీకి ఎంత మేరకు దొరుకుతారన్నది ఇప్పుడు ప్రశ్న. జనంలో లేకుండా ఇంట్లోనో, కార్యాలయంలోనో కూర్చుంటే క్యాడర్ లో ఎలాంటి ధైర్యం ఉండదు. వారు కూడా ఇప్పటికే డీలా పడిపోయారు. నేతలే వెళ్లిపోతుంటే ఇక కార్యకర్తలు బయటకు వచ్చి ఆందోళన కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటారన్న ప్రశ్నకు అధినేత నుంచి సమాధానం లేదు. జిల్లా నేతలతో సమావేశాలను తాడేపల్లి పార్టీ ఆఫీసులో పెట్టి తాను జనవరి మూడోవారంలో జిల్లాల పర్యటన చేస్తానని ప్రకటించడంతో ఎక్కువ మంది ఆశలు పెట్టుకున్నారు. జనంలో ఉంటే కొంత పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే పార్టీలో ఉన్న నేతలు కూడా యాక్టివ్ గా లేరు. ఎవరో ఒకరిద్దరు మినహా నేతలందరూ దాదాపు మౌనంగానే ఉన్నారు. వారందరూ యాక్టివ్ కావాలంటే తిరిగి తమ పార్టీ అధినేత జగన్ జనంలోకి రావడమే పరిష్కారం అని క్యాడర్ భావిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఎనిమిది నెలలు కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పడంలో వైసీపీ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది వైసీపీ సోషల్ మీడియా సయితం పూర్తిగా సైలెంట్ అయిపోయింది. ఇటు మీడియా మద్దతు లేక, జగన్ జనంలోకి రాక పార్టీ ఎలా బలోపేతం అవుతుందని కొందరు సీనియర్ నేతలు ప్రశ్నిస్తున్నారు. జనవరి మూడో వారంలో వస్తానని ప్రకటించడం ఎందుకు? తర్వాత

# సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు

జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెళ్తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్న సౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది–ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు, రాజస్థాన్ కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం. కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలస వస్తున్నారు. ఇక్కడున్న జనాభా గ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు.భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్ తో చాలా మంది ఉంటున్నారు. ఇవాళ్టి రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా పెరిగింది. ఎంత సంపాదించినా డైలీ ఖర్చులకే సరిపోతుండడంతో మధ్యతరగతి జనం చాలా వరకు ఒకరిద్దరు సంతానంతోనే సరిపెడుతున్నారు. ఈ రోజుల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మందిని కనేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. ఎందుకంటే ఆ స్థాయి ఖర్చులను భరించే స్తోమత ఉండడం లేదు. కానీ ఇది దేశానికే అందులోనూ సౌత్ ఇండియాకు పెద్ద ఎత్తున నష్టం కలిగించే పరిణామంగా మారుతోందిజనాభా పెరుగుదల విషయంలో ఇప్పుడు కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశం ఉంది. ఆ ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన, నిధుల కేటాయింపులు ఉండబోతున్నాయి. దాంతో దేశానికి ఎక్కువ సంపాదించి పెడుతున్న దక్షిణాది రాష్ట్రాలైనా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక విపరీతంగా నష్టపోయే ముప్పు ఎదుర్కొంటున్నాయి. అందుకే జనాభా పెంచాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. మరోవైపు జనాభా ప్రకారం కాకుండా రాష్ట్రాల పన్నుల వాటా ఆధారంగా నిధుల డిస్ట్రిబ్యూషన్ ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం, రీ సర్వే పై ప్రత్యేక దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారము, రీ సర్వే పై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. (తరువాయి 4లో...)

# అంతర్జాతీయ చిత్రకళా పోటీలలో

# సత్తా చాటిన కంభం చిత్ర కళాకారులు



ఇంటర్నేషనల్ మెగా బ్రహ్మోత్సవం అవార్డు అందుకుంటున్న పఠాన్ ఖాసీం.
బ్రహ్మోత్సవ చిత్రనిధి అవార్డు అందుకుంటున్న యం. రాజశేఖర రాజు.

(షణ్ముఖ వెలుగు కంభం జనవరి 21)

తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో కోనసీమ చిత్ర కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 35వ అంతర్జాతీయ స్థాయి చిత్రకళ పోటీలు నిర్వహించిన సందర్భంగా చిత్రకళా బ్రహ్మోత్సవం మరియు బహుమతి ప్రధాన కార్యక్రమం(2025) 19-1-2025న అమలాపురంలో జరిగింది. ఇందులో కంభం చిత్రకారులు పఠాన్. ఖాసిం వేసిన "స్టిల్ లైఫ్ పెయింటింగ్" కు ఇంటర్నేషనల్ మెగా బ్రహ్మోత్సవం అవార్డు మరియు యం. రాజశేఖర రాజు వేసిన "లేడీ ఇన్ ద మిర్రర్" పెయింటింగ్ కు బ్రహ్మోత్సవ చిత్రనిధి అవార్డు అలాగే ఉన్నం. విజయ్ కుమార్ వేసిన "ది లయన్" చిత్రానికి ఇంటర్నేషనల్ చిత్రకళ గోల్డెన్ పద్మ అవార్డు సాధించడం జరిగింది. ఈ అవార్డులు కోనసీమ చిత్రకళా పరిషత్ వ్యవస్థాపకులు కొరసాల సీతారామస్వామి అధ్యక్షతన అమలాపురం ఎంపి గంటి హరీష్ మాతూర్, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం ఆర్డీఓ కే మాధవి, చైర్పర్సన్ సత్య నాగేంద్రమణి, కోనసీమ చిత్రకళా పరిషత్ అధ్యక్షులు మెట్ల రమణబాబు చేతుల మీదుగా వీరిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వీరికి కంభం పట్టణవాసులు మాజీ జెడ్పిటిసి జాకీర్, యుటిఎఫ్ సభ్యులు పాండు, కలాం, పుర ప్రముఖులు, కుటుంబ సభ్యులు, తోటి చిత్రకారులు, చిత్రకళ అభిమానులు, తదితరులు, అభినందనలు తెలియజేశారు. (తరువాయి 4లో...)



ఇంటర్నేషనల్ చిత్రకళ గోల్డెన్ పద్మ అవార్డు అందుకుంటున్న ఉన్నం విజయ్ కుమార్
ఇంటర్నేషనల్ మెగా బ్రహ్మోత్సవం
అవార్డు అందుకున్న పఠాన్ ఖాసీం

## వరదలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ శాఖ ఇంజనీర్ల సేవలు భేష్

చంద్రబాబు సంస్కరణలతోనే విద్యుత్ రంగంలో పెట్టుబడులు
విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ సమస్య పరిష్కారానికి చర్యలు
8 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తే లక్ష్యం
రాజకీయ మనుగడ కోసమే కొందరు అసత్య ప్రచారాలు
ఏపీ ఎస్ఈబీ ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణలో
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 21)

విజయవాడ వరదలతో పాటు అనేక ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ రంగ ఉద్యోగులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఏపీ ఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడలోని సుజనా కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సంస్కరణలోనే విద్యుత్ రంగంలో ఉద్యోగాల (తరువాయి 4లో...)



## ఆర్కె కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 21)

షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓ రాధాకృష్ణ కు జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పొదిలిలోని ఆర్కె నివాసంలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ళు సుఖశాంతులతో ఉండాలని, రాధాకృష్ణ స్థాపించిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ద్వారా అక్రమార్కుల పై ఉక్కుపాదం మోపి ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని ఆకుపాటి ఆకాంక్షించారు. జిల్లాలో షణ్ముఖ వెలుగు పత్రిక దినాదినాభివృద్ధి చెందుతుందని, అందుకు కారణం ఆ పత్రిక ప్రజల పక్షాన నిలవడమేనన్నారు. ప్రస్తుత కాలంలో అన్ని రంగాలు వ్యాపారంగా మారిన తరుణంలో ప్రజల పక్షాన నిలుస్తూ వారికి అండగా నిలుస్తున్న ఆర్కె కు దేవుడు దయ మెండుగా ఉండి పేదలకు న్యాయం జరిగేందుకు ఆర్కె కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆర్కె కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కనిగిరి నియోజకవర్గ షణ్ముఖ వెలుగు పత్రిక ప్రతినిధులు జి సత్యంరెడ్డి, టి మాల్యాద్రిరెడ్డి, బండి రమేష్, తదితరులు ఉన్నారు.

## పీఎం అవార్డ్స్ కోసం ప్రతిపాదనలు నమోదు చేయండి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

పీఎం అవార్డ్స్ కోసం తగిన ప్రతిపాదనలతో వివరాలను వెబ్సైట్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 2022 ఏప్రిల్ నెల నుంచి 2024 డిసెంబరు నెలాఖరు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన వివరాలతో సమగ్ర నివేదికలను రూపొందించాలని అధికారులకు ఆమె దిశా (తరువాయి 4లో...)



## ప్రజల పక్షాన నిలవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 21)

పత్రికా రంగానికి సమాజంలో ఎనలేని ప్రాధాన్యత ఉందని, పత్రికలు ప్రజల పక్షాన నిలిచి అక్రమాలను వెలుగులోకి తెచ్చినపుడే ప్రజల మన్ననలు పొందుతాయని, ఆ కోవలో షణ్ముఖ వెలుగు పత్రిక నిలవడం అభినందనీయమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం షణ్ముఖ వెలుగు పత్రిక క్యాలెండర్లను ఒంగోలులో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన (తరువాయి 4లో...)




చిత్రకారుడు పఠాన్ ఖాసిం వేసిన చిత్రం



పటాన్ ఖాసిం (కంభం)

# అంతర్జాతీయ చిత్రకళా పోటీలలో సత్తా చాటిన కంభం చిత్ర కళాకారులు




ఉన్నం విజయ కుమార్ గీసిన " ద లయన్ చిత్రం



ఉన్నం విజయ కుమార్ (కంభం)



చిత్రకారుడు యం రాజ శేఖర రాజు వేసిన " లేడీ ఇన్ ద మిర్రర్ " చిత్రం



యం. రాజ శేఖర రాజు(కంభం)

## రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం, రీ సర్వే పై ప్రత్యేక దృష్టి సారించండి

ఆయా అంశాలపై మంగళవారం ప్రకాశం భవనము నుంచి డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని కలెక్టర్ అన్నారు. ఈ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారం పై ముఖ్యంగా రెవిన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె పునరుద్ఘాటించారు. మ్యూటేషన్ల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుతం రీ సర్వే ప్రక్రియను కూడా మండలంలోని ఒక్క గ్రామానికే చేస్తున్నందున లోప రహితముగా నిర్వహించాలని అన్నారు. సర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి స్పష్టమైన అవగాహన కోసమే జిల్లాస్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మీకోసం అర్జీల పరిష్కారంలోనూ నిర్లక్ష్యం ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన్న ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వరదలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ శాఖ ఇంజనీర్ల సేవలు భేష్

కల్పనతో పాటు పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. అనేక ప్రైవేటు విద్యుత్ రంగ సంస్థలకు ధీటుగా ఏపీ విద్యుత్ రంగ ఉద్యోగులు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. విద్యుత్ రంగం అంటే వ్యాపార రంగం కాదు.., సేవా రంగమని తెలిపారు. ఈ శాఖకు మంత్రిగా ఉన్నందుకు తనకు ఎంతో గర్వపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఏటా విద్యుత్ వినియోగం పెరిగిపోతుందని... దీనితో కొన్ని ప్రాంతాల్లో ఉద్యోగులపై పని ఒత్తిడి కూడా ఎక్కువ అవుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అయినా లైన్ మెన్ నుంచి ఏఈ, ఆ పై అధికారుల వరకూ 24 గంటలూ పని చేస్తూ.. రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తూ.. తమ చిత్తశుద్ధిని చాటుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇంత కష్టపడుతున్నా... రాజకీయ అస్థిత్వం కోసం కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఉండవు అని ఇప్పటికే అసెంబ్లీలో ప్రకటించినా... ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ అవసరాల కోసం తప్పుడు ప్రచారాలు చేయడం మంచిది కాదని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు.

**ఔదార్యంలోనూ మేటి**

మిగిలిన అన్ని రంగాలకూ భిన్నంగా విద్యుత్ రంగ ఉద్యోగులు ఒడుదొడుకులు, ఒత్తిడిలు మధ్య తమ అత్యవసర విధులను నిర్వహిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడ బుడమేరు వరదలు వచ్చినప్పుడు.. అందరికంటే ముందుగా ఒక రోజు వేతనాన్ని వరద బాధితులకు విరాళంగా ప్రకటించి విద్యుత్ ఉద్యోగులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోనున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామన్నారు. సీఎం దావోస్ పర్యటనతో పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు మరింత పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 8 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో విద్యుత్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసి.. ప్రజలపై పెను భారాలు వేసిందని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి ఏపీ విద్యుత్ రంగాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులతో పాటు అందరం కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఉద్యోగులకు అందుబాటులో ఉంటా...**

ఉద్యోగులు నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు చూస్తుంటే నాపై మరింత బాధ్యత పెరిగినట్లు భావిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విద్యుత్ ఉద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అవసరం అయితే సీఎం చంద్రబాబు దృష్టికి కూడా ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, నేడు కూటమి ప్రభుత్వ హయాంలోనే ఉద్యోగులకు మంచి జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో ఎండీ కీర్తి చేకూరి, ఏపీఎస్ఈబీ నాయకులు శామ్యూల్, నాగప్రసాద్, రామారావు, గోపాలకృష్ణ, శైలేంద్ర, ఇంజనీర్లు, తదితరలు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన నిలవాలి

మాట్లాడుతూ సామాన్యులు అన్ని సమయాల్లో అధికారులు, పాలకులను కలవలేరని, వారి సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చినపుడు వారికి న్యాయం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో షణ్ముఖ వెలుగు పత్రిక ప్రజల పక్షాన నిలవడంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా అక్రమాలను, అన్యాయాలను వెలుగులోకి తెచ్చి ప్రజలకు భరోసా కల్పించడంలో వెలుగు పత్రిక ముందుండాలని ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, సిఎస్‌పురం మండల పార్టీ అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు బొబ్బూరి రమేష్, వెంకటాద్రి, కనిగిరి నియోజకవర్గ షణ్ముఖ వెలుగు పత్రిక ప్రతినిధులు జి సత్యంరెడ్డి, టి మాల్యాద్రిరెడ్డి, బండి రమేష్, తదితరులు ఉన్నారు.

## పీఎం అవార్డ్స్ కోసం ప్రతిపాదనలు నమోదు చేయండి

నిర్దేశం చేశారు. పీ.ఎం. అవార్డుల కోసం మొత్తం మూడు కేటగిరీలలో 14 అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సైట్ లో నమోదు చేయాల్సి ఉన్నది. హర్ ఘర్ జల్ యోజన , ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పిఎం విశ్వకర్మ , ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పిఎం స్వానిధి, సక్షం అంగన్వాడి మరియు పోషన్ అభియాన్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన , పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, మిషన్ ఇంద్రధనస్సు, రైతులు , మత్స్యకారులు , పశుపోషకులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం అమలు చేస్తున్న వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సవివరంగా తెలియ చేయాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా యాస్పిరేషనల్ బ్లాక్ అభివృద్ధి కింద ఎర్రగొండపాలెం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను, వినూత్న కార్యక్రమాల కింద జిల్లాలో అమలు చేస్తున్న బంగారు బాల్యం, మార్గదర్శిని కార్యక్రమాలను కూడా సమగ్రంగా నివేదించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ వెంకటేశ్వర్లు, డి.ఎం.హెచ్.ఓ. టి. వెంకటేశ్వర్లు, డి సి హెచ్ ఎస్ సూరిబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా విద్యాధికారి కిరణ్ కుమార్, ఐ.సి.డి.ఎస్ పీ డి హేనా సుజన్, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, విపత్తుల నిర్వహణ విభాగ డిపిఎం మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వయోజన విద్య పోస్టర్, బుక్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 21)

పొదిలి మండలానికి సంబంధించిన ఉల్లాస్(వయోజన విద్య) పోస్టర్, బుక్స్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జవహర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళల్లో చదువు లేని మహిళలకు సాయంత్రం పూట ఉచితంగా విద్యను నేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మొదటి విడతగా 1039 మందినీ అక్షరాశులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎపిఎం గోపాలకృష్ణ, వయోజన విద్య సూపర్‌వైజర్ చెన్నారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నీసా, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లను కలిసిన డాక్టర్ స్వర్ణగీత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత కుటుంబ సమేతంగా మంగళవారం దామచర్ల జనార్ధన్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ గీత భర్త న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు, కుమారుడు డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు, పొదిలి టౌన్ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసిం, పూజల సురేష్ బాబు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 21)

ది పొదిలి కేఫ్ నందు షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓ రాధాకృష్ణ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, స్నేహితుల నడుమ మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. స్నేహితులు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి అందరు స్వయంగా తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు ఎడిటర్ రాధాకృష్ణ సతీమణి మోహన సుందరి కుమార్తెలు సాయిలేఖన, షణ్ముఖ ప్రియ, స్నేహితులు విజయ్, రసూల్ , సాయి, సాంబ, అల్లావుద్దీన్ , అభిషేక్, జావేద్ , భాష , అన్వర్, సుకుమార్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.










# చెత్త నుంచి సంపద సృష్టిస్తున్న రెండో రాష్ట్రం ఏపీ చంద్రబాబు నాయుడు ఆలోచనకు రూపమే

### జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్
### స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మరిన్ని ప్లాంట్లు రావాలి
### విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, గుంటూరు, జనవరి 21)

చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లును ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. గుంటూరు లోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మంగళవారం సందర్శించారు. చెత్తను ప్రాసెసింగ్ చేసి, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను అక్కడి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గుంటూరు జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ లో విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లోని మూడు కార్పోరేషన్లు, ఐదు మున్సిపాలిటీల నుంచి చెత్తను సేకరించి శుభ్రం చేయడంతో పాటు గంటకు 15 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు.



పర్యావరణహితం కోసం ఇలాంటి ప్లాంట్లు మరిన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి రావాలన్నారు. నాడు చంద్రబాబు దూరదృష్టితోనే ఏపీకి జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ వచ్చిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దేశం వ్యాప్తంగా చూస్తే దేశ రాజధాని దిల్లీ తరువాత ఇలాంటి ప్లాంట్లు కేవలం ఏపీలోనే ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో చెత్త సేకరణ సరిగా జరగలేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. అంతేగాకుండా నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చెత్త మీద కూడా పన్ను వేశారని గుర్తు చేశారు. సంపద సృష్టించాలంటే పన్నుల రూపంలో వసూలు చేయడం మాత్రమే కాకుండా విద్యుత్ ఉత్పత్తి చేసి కూడా సృష్టించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిందాల్ ప్రాజెక్ట్ ప్రెసిడెంట్ ఎంవీ చారీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 21)

పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు 2,280 నోటు పుస్తకాలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం అయిన జనవరి 23వ తేదీన ఈ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయాల్సి ఉందని, కానీ అదే రోజు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని తన ఇంటి వద్ద ఏర్పాటు చేశామని, అందువలన ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముందుగా చేపట్టవలసి వచ్చిందని అన్నారు. ఈ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని కానీ అందరి కృషితో విద్యా సదుపాయాలు మెరుగు చేస్తామని ప్రతి విద్యార్థి, విద్యార్థినిలు చిన్న వయసు నుంచి ఉన్నత లక్ష్యం ఎంచుకోవాలని నిత్యం కష్టపడే ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి, నిరుద్యోగి, వ్యాపారవేత్త, రైతు, రైతు కూలీ కూతురైన కొడుకు అయినా కష్టపడితేనే ఫలితాలు వస్తాయని తద్వారా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలా కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీస్, గ్రూప్ వన్ ఆఫీసర్లు ఈ ప్రాంతం నుంచి తయారు కావాలని దానికి తగ్గట్టుగా తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం లోకేష్ బాబు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ స్కూల్లో ఏదో ఓ కార్యక్రమం చేపడతామని జనవరి 23న జరిగే లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ మెనూలో వాటిని అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.







# నియోజకవర్గ స్థాయి "ఓటర్ల దినోత్సవం" పోటీలు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 21)

మండల విద్యావనరుల కేంద్రంలో తహసీల్దార్ బాల కిషోర్ ఆద్వర్యంలో యంఇఓ ఆంజనేయులు అధ్యక్షతన డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖరరావు నిర్వహణలో జాతీయ ఓటర్ల దినోత్సవం నియోజకవర్గస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై ఓటు అనేది మానవ జీవనానికి వజ్రాయుధం అనీ , ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులందరూ వారి తల్లిదండ్రులను ఓటు నమోదు, వినియోగం చేసుకునేలా చైతన్యవంతులుగా చేయాలని పిలుపునిచ్చారు. విజేతలను అభినందించారు. యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా జీవనంలో హక్కుల సాధనకు, మంచి నాయకులు, పరిపాలన కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటుహక్కని, దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికలవేళ ఓటును అమ్ముకోవటం క్షమించరాని నేరమని ప్రతీ యువత తెలుకోవాలన్నారు. మండల స్థాయిలో విజేతలైన వారికి నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఇలాంటి పోటీలలో చురుకుగా పాల్గొనాలని, ప్రతీ ఒక్కరూ 18 సంవత్సరాలు నిండివుంటే ఓటుహక్కు నమోదు చేయించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుల్షాన్ ఆత్మానంద ప్రభాకర్ తిరుపతి నాయక్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీలు 10వ తరగతి వరకు జూనియర్ ఇంటర్, డిగ్రీ విద్యార్థులు సీనియర్ విభాగం గాను పరిగణించి పోటీలు నిర్వహించారు. ఈ నాటి కార్యక్రమంలో విజేతలకు ఈనెల 25వ తేదీన తహశీల్దార్ కార్యాలయంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో సర్టిఫికెట్, షీల్డు అందచేయటం జరుగుతుందని యంఇఓ ఆంజనేయులు తెలిపారు. అంతే గాక ఈ నాటి విజేతలు 23వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాల్సి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనటం శుభపరిణామం.








# జీజీహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

ఒంగోలులోని జీజీహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స జరిగింది. కాకినాడకు చెందిన ఒక యువతి ముక్కులో పెరుగుతున్న రక్తపు గడ్డను నయం చేయించుకునేందుకు కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చూపించుకొన్నప్పటికి జబ్బు నయం కాకపోవడంతో ఒంగోలు జీజీహెచ్ కి రావడం, ఇక్కడి వైద్యులు దానిని చాలెంజ్ గా తీసుకొని విజయవంతంగా శస్త్ర చికిత్స చేయడం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జీజీహెచ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు వెల్లడించారు. కాకినాడ లో ప్రవీణ్ – నందిని దంపతులు నివసిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ప్రవీణ్ రోజువారీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. నందినికి దాదాపు ఇరవై ఏళ్ల నుండి ముక్కులో నుండి మాంసపు ముద్దలా కండ పెరిగి బయటకు వస్తుంది. దీనివల్ల ఆ యువతి గాలి పీల్చడం కష్టంగా ఉండేది. దానికి తోడు ముక్కులో వచ్చిన రక్తపు కండ తాకితే నీళ్లగా రక్తం కారెది. దాంతో భయాందోళనలకు చెందిన భార్యాభర్తలు వెంటనే రెండు చోట్ల చూపించి చికిత్స చేయించినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదు. పైగా ముక్కు రెండో భాగంలో కూడా ఇదే సమస్య కనిపించడంతో ఆ యువతి శ్వాస తీసుకోవడం కూడా చాలా కష్టంగా మారింది. రోజువారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే ప్రవీణ్ కు తన భార్యకు చికిత్స ఎలా చేయించాలని ఆందోళన పడుతున్న సమయంలో, ఒంగోలులో ఉంటున్న తన బంధువుల ద్వారా ఒంగోలు జీజీహెచ్ లో మంచి వైద్యం అందుతుందని తెలుసుకోవడంతో తన భార్యను కాకినాడ నుండి గత ఏడాది నవంబర్ లో ఇక్కడికి తీసుకొచ్చారు. జిజిహెచ్ లోని ఈ ఎన్ టీ హెచ్ ఓ డి ప్రభాకర్ ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకొన్నారు. ఆ యువతికి పలు టెస్టులు చేసిన తర్వాత రైనో స్పోరియోసీస్ గా నిర్ధారించారు. ఆ సమయంలో ఆ యువతి ప్లేట్ లెట్స్ కూడా పడిపోవడంతో, వైద్య బృందం అన్ని జాగ్రతలు తీసుకొని శాస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించింది. నవంబర్లో శస్త్ర చికిత్స జరిగిన తర్వాత ఇప్పటివరకు ఎలాంటి సమస్య రాలేదని ప్రవీణ్ మీడియాకు తెలిపారు.






# ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 21)

ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరు నగరంలో జరుగుతున్న సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 19వ తేదీన ప్రారంభమైన ప్రచార జీబు జాతా ఉదయం 11 గంటలకు ఉలవపాడు చేరింది. ఉలవపాడు ఆటో స్టాండ్ వద్ద సిపిఎం,సీఐటీయూ నాయకులు జాతాకు స్వాగతం పలికారు. ఉలవపాడులో సిపిఎం ప్రచార జాతా ను ఉద్దేశించి సీపీఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులకు కొమ్ము కాస్తున్నాయని విమర్శ చేశారు. విశాఖ ఉక్కు కార్మికుల సంవత్సరం పైగా పోరాడుతుంటే కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. కనీస మద్దతు ధర చట్టం అమలు చేసి రైతాంగాన్ని ఆదుకుంటామని ఇచ్చిన హామీ అమలు కాలేదు అన్నారు. వ్యవసాయ కూలీలకు ఆసరా ఉన్న ఉపాధి హామీ చట్టానికి ప్రతి ఏటా నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ వేస్తానని ఎస్సీ వర్గీకరణ ను అడ్డంపెట్టి ఆపిందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీ నేటికి నెరవేరలేదు అన్నారు. పైగా పాలకులు సర్ చార్జీల పేరుతో కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. కార్పొరేట్లకు రాయితీలిస్తూ, పేద ప్రజలపై భారాలు వేయటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర మహాసభలలో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ఎలాంటి ఉద్యమాలు చేయాలో కార్యాచరణ రూపొందిస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3న నెల్లూరు నగరంలో జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ జాతాలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ మాట్లాడారు. ఈ జాత కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు చిమటా శ్రీనివాసులు, డి కోటేశ్వరరావు, పందిళ్ల సుబ్బారావు, నెల్లూరు శ్రీను, వేణు, శ్రీకాంత్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.







# యర్రగొండపాలెంలో మినీ జాబ్ మేళాకు విశేష స్పందన








(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 21)

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంలో నిర్వహించిన మినీ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కంపెనిల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. అనంతరం అభ్యర్థులకు కన్ఫర్మేషన్ లెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఈ జాబ్ మేళా నిర్వహించినందుకు అభ్యర్థులు ప్రభుత్వానికి ఎరిక్షన్ బాబు కళాశాల సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ విజయకుమారి, సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

# నేడు ఒంగోలులో అక్కినేని వర్ధంతి వేడుకలు

## సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్‌కు అక్కినేని అవార్డు ప్రధానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

పద్మభూషణ్, దాదా ఫాల్కే అవార్డు గ్రహీత, నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 11వ వర్ధంతి వేడుకలు బుధవారం సాయంత్రం 6 గంటలకు ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట




కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా సినీ నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అవార్డు-2025ను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఈ అవార్డును కళాతపస్వి కె. విశ్వనాథ్, సినీ హీరోలు సుమన్, చంద్రమోహన్ తో పాటు పలువురు సినీ రంగ ప్రముఖులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ గాయనీ గాయకులు పాల్గొనే సంగీత విభారికి వ్యాఖ్యాతగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ వ్యాఖ్యాతగా ఉగాది పురస్కారం అందుకున్న పొన్నూరు వేంకట శ్రీనివాసులు వ్యవహరిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు, మండవ మురళీకృష్ణ, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. కనుక నగరంలోని కవులు, కళాకారులు, సాహిత్య, సంగీత కళాసంస్థల ప్రతినిధులు, అక్కినేని అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్టు

## రూ.19,500 నగదు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 21)

యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి గ్రామంలో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఎర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.19,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే తెలియపరచాలని మండల ప్రజలకు ఎస్ఐ చౌడయ్య విజ్ఞప్తి చేశారు.

# తమ్ముడు మరణిస్తే అన్నకు తొలి సారిగా ప్రభుత్వ ఉద్యోగం

## ఉద్యోగి మరణించిన 12 ఏళ్ళ తర్వాత అన్నకు జిల్లా కలెక్టర్‌తో ఉత్తర్వులు ఇప్పించిన దళిత నేత నీలం నాగేంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)



కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన నావూరి రామకృష్ణ మరణానంతరం 12 ఏళ్ళ తరువాత రామకృష్ణ అన్న ఏడుకొండలుకు కారుణ్య నియామకం క్రింద జిల్లా కలెక్టర్ ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు సమక్షంలో జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఏడుకొండలుకు అటెండర్ గా నియమించిన ఉత్తర్వుల్ని ఇచ్చారు. మద్రిపూడి మండలం చిమట గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులస్తులు నావూరి అంజమ్మ - వెంకటస్వామి దంపతులకు చిన్న కొడుకు రామకృష్ణ పుట్టుకతో మూగ. రామకృష్ణ కుటుంబం చీమకుర్తి మండలం మద్రిచెట్లపాలెంలో స్థిరపడింది. రామకృష్ణకు డిసిఓ కార్యాలయంలో టైపిస్టుగా ఓపెన్ కాంపిటీషన్లో ఉద్యోగం వచ్చింది. రామకృష్ణ ఒంగోలులో ఉద్యోగం చేస్తూ రోజూ మద్రిచెట్లపాలెంలోని ఇంటికి వచ్చేవాడు. 12 ఏళ్ళ క్రితం మద్రిచెట్లపాలెంలో బహిర్భూమికి బయటకు వెళ్లిన రామకృష్ణ కాలుజారి గ్రానైట్ క్వారీ గుంటల్లో పడి, సాయం కోసం అరవ లేక, ఒడ్డుకు లాగేందుకు ఎవరూ లేక, నీళ్ళలో మునిగిపోయి మరణించాడు. రామకృష్ణ మరణంతో కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సి ఉంది. అయితే రామకృష్ణ తల్లిదండ్రులు తాము వృద్ధులమని, తమకు ఉద్యోగం వద్దని, తమ పెద్ద కుమారుడు ఏడుకొండలకు ఉద్యోగం ఇప్పించాలని కో-ఆపరేటివ్ అధికారులను కోరారు. అయితే ఏడుకొండలకు ఉద్యోగం ఇచ్చేందుకు కో-ఆపరేటివ్ అధికారులు నిరాకరించారు. అన్న మరణిస్తే తమ్ముడికి, అక్క మరణిస్తే చెల్లికి ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ ఉన్నాయని, తమ్ముడు మరణిస్తే అన్నకు, చెల్లి మరణిస్తే అక్కకు ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ లేవని 12 సంవత్సరాల పాటు కో-ఆపరేటివ్ శాఖ చుట్టూ వెంకటస్వామిని కాళ్ళరిగేలా తిప్పించుకున్నారు. ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ లేవని రెండుసార్లు ఏకంగా ఎండార్స్మెంట్ కూడా ఇచ్చారు. కో-ఆపరేటివ్ అధికారి రాజశేఖర్ కూడా ఉద్యోగం రాదని తేల్చేశారు. ఈ దశలో వెంకటస్వామి కుటుంబం తమ బంధువైన మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ద్వారా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. తమ పెద్ద కుమారుడు కి ఉద్యోగం ఇప్పించాలని నాగేంద్రను కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే కారుణ్య నియామకం కింద ఉద్యోగాలను ఇచ్చే ప్రభుత్వ జీఓలను అధ్యయనం చేసిన నీలం నాగేంద్రరావు తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇవ్వవచ్చు అని పేర్కొన్న జీఓను రిఫరెన్స్ గా చూపి, వెంకటస్వామి కుటుంబ సభ్యులతో మరొకసారి దరఖాస్తు చేయించారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియాతో మాట్లాడారు. రూల్స్ లేవనే పేరుతో తమ మధ్య పని చేసి, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగస్తుడి కుటుంబం పట్ల కనీస జాలి, దయ లేకుండా, కారుణ్య నియామకం ఇచ్చేందుకు నెగటివ్ మైండ్ సెట్ తో ఫైళ్ళు సర్కులేట్ చేయటాన్ని నీలం నాగేంద్ర కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా దళిత నేత నీలం నాగేంద్ర అభిప్రాయంతో ఏకీభవించారు. వెంటనే కారుణ్య నియామకం కింద నావూరి రామకృష్ణ సోదరుడు ఏడుకొండలకు కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ లోనే ఉద్యోగం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు అన్న మరణిస్తే తమ్ముడికి, అక్క మరణిస్తే చెల్లికి ఉద్యోగాలు ఇచ్చే రూల్స్ ఉన్న ప్రకాశం జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారిగా తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇచ్చిన ఘటన దళిత నేత నీలం నాగేంద్రరావు, జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా వల్ల చరిత్రగా, రిఫరెన్స్ గా నిలిచిపోయింది. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, దళిత నేత నీలం నాగేంద్రరావు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్యలకు నావూరి అంజమ్మ, వెంకటస్వామి, ఏడుకొండలులు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి బలపడాలి

## మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాజీ
## బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడిగా సెగ్గం శ్రీనివాసరావు
## నూతన అధ్యక్షుడికి అభినందనల వెల్లువ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

మున్ముందు జరిగే ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేసే విధంగా బలపడాలని బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాజీ పిలుపునిచ్చారు. జిల్లా బిజెపి అధ్యక్షులుగా నూతనంగా సెగ్గం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మున్ముందు జరిగే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఆంధ్రప్రదేశ్లో ఒంటరిగా పోటీ చేసే స్థాయికి ఎదగాలని బిజెపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ అన్నారు. ఒంగోలు బిజెపి అధ్యక్షుని ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒంగోలులో సింధూర హోటల్లో జరిగిన ఈ సమావేశానికి పలువురు జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అండదండల తో పార్టీని బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఎన్నికయ్యా నూతన కార్యవర్గం పార్టీ ఎదుగుదలకు కష్టపడి పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన సెగ్గం శ్రీనివాసరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి కందుకూరి సత్యనారాయణ, బిజెపి జిల్లా నాయకుడు డాక్టర్ నరసింహారావు, పూర్వ అధ్యక్షులు పివి శివారెడ్డి, కృష్ణారెడ్డి, యోగయ్య యాదవ్, కోగంటి శ్రీనివాస్ చౌదరి, శివాజీ, నాగేంద్ర యాదవ్ దనిశెట్టి రాము నాయకులు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేశారు.





# పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 21)



మండలంలోని చెట్లమిట్ట, బోయత గుంపలలో రైతు సేవా కేంద్రాల, రైతు పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె బుజ్జి బాయి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా మిరప పంటలను సందర్శించి మిరపలో ఎక్కువగా పూత పురుగు ( మిడ్జ్ ఈగ), కాయ తొలిచు పురుగులను గమనించడం జరిగింది.

**పూత పురుగు (మీడ్జి ఈగ):**

ఈ పురుగు ఆశించిన మొక్కలు కాయలు ముడుచుకొని పోయి పూర్తిగా అభివృద్ధి చెందకుండా వంకరగా మారుతాయి. తల్లి పురుగు దోమ వలే ఉండి పసుపు గోధుమ రంగులో ఉంటాయి. ఈ పురుగు నివారణకు వేప నూనె 15,00పిపిఎం, 3 ఎంఎల్, లేక ప్రిప్రోనిల్ 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాయ తోలుచు పురుగులు :**

ఈ పురుగు నివారణకు బంతి, ఆముదం మొక్కలను ఎర్ర పంటగా వెయ్యాలి. లద్దె పురుగు నివారణకు ఐదు కిలోల తవుడు, 500 గ్రాముల కర్బరిల్, 500 గ్రాముల బెల్లంతో తగినంత నీటిని కలిపి చిన్న చిన్న ఉండలు చేసి చేలల్లో సమానంగా చలితే నెలలలో దాగివున్న పురుగు రాత్రులందు బయటకు వచ్చి తినటం వలన చనిపోతాయి. స్పైనోసాడ్ 0.25 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చని చెప్పారు. అదే విధంగా కాకర పంటలో ఫ్యూజెరియం వేరు కుళ్ళ తెగుళ్ల గమనించడం జరిగింది ఈ తెగుళ్ల ను ఎండు తెగులు అని కూడా అంటారు. తెగులు సోకిన తీగలు వడలిపోయి అకస్మాత్తుగా ఎండిపోతాయి. ఆకులు వాడిపోతాయి. ఈ శిలింద్రం భూమిలో ఉండి వ్యాప్తిస్తుంది.

ఈ తెగులు నివారణకు బోర్డు మిశ్రమము 1% లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి 3 గ్రాములు చొప్పున కలిపిన ద్రవణాన్ని మొక్క మొదలు చుట్టూ నేల తడిచేలా పది రోజుల్లో వ్యవధిలో రెండు నుంచి మూడుసార్లు పోయాలి. ఈ శిలింద్రం భూమిలో ఉంటుంది కనుక పంట మార్పిడి చేయాలి. ఆఖరి దిక్కులో వేప పిండి 850 కిలోలు ఒక ఎకరాకు వేసి కలదున్నాలి.

అంటే వేసిన తర్వాత పై కోటర్ మా వీరిడి కల్చర్ను పశువుల ఎరువులో అభివృద్ధి చేసి భూమిలో పాదుల దగ్గర వేయాలని తెలిపారు.

# పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జవ్వాజి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 21)

మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువైద్య శిబిరాన్ని మండల పార్టీ అధ్యక్షులు శ్రీ జవ్వాజి రామానుజులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ బి చిన్న బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు, దూడలకి, నట్టల నివారణ, గేదెలకు, గర్భకోశ వ్యాధులకు సంబంధిత వ్యాధులకు మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ పశువైద్యాధికారి వి అశోక్ కుమార్, ఇడుపూరు గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి అనిత , గోపాలమిత్ర వి సుబ్బారావు, యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు సాయితేజ, తేజస్విని, అటెండర్ ఎస్ కోటిరెడ్డిలు పాల్గొన్నారు.

# చింటగుంట, రాయవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య
## ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 21)

మంగళవారం మండలంలోని రాయవరం, చింతకుంట గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కంది, శనగ, పంట లను రైతులతో కలిసి పరిశీలిచడం జరిగింది. తదుపరి చింతకుంట, రాయవరం గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో భాగంగా రైతులు తాము సాగు చేసిన ప్రతీ పంటను ఆర్.యస్.కె సిబ్బందిని సంప్రదించి పంట నమోదుతో పాటుగా, ఈకెవైసి కూడా చేపించుకోవలని తెలిపారు. అలానే రాష్ట్ర వ్యాప్తంగా భూమి గల ప్రతీ రైతుకు రైతుసేవాకేంద్రం సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ చేసి ఒక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పంటల బీమా, ఇతర వ్యవసాయ సంబంధ సేవలను పొందడానికి ఈ గుర్తింపు సంఖ్య ముఖ్యమని ఆయన తెలిపారు. కావున ప్రతీ ఒక రైతు వెంటనే తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కి లింక్ అయిన మొబైల్ ను, భూమి రికార్డు వివరాలను తీసుకొని రైతుసేవాకేంద్రం సిబ్బందిని సంప్రదించి చేపించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట, రాయవరం గ్రామాల ఆర్‌యస్‌కె సిబ్బంది వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రైతులు పాల్గొన్నారు.

# నేడు గిడుగు రామ్మూర్తి పంతులు 85వ వర్ధంతి సభ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

స్థానిక ఒంగోలులోని జిల్లా గ్రంథాలయంలో బుధవారం ఉదయం పది గంటలకు సాహిత్య వ్యాసంగంలోనూ, నూతన విద్యా రంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యవహారిక భాషను వాడాలన్న మహోద్యమానికి ప్రాణం పోసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు 85వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా, వక్తలుగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, ప్రముఖ కవి యువి రత్నం, ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, యం సూర్య కుమారి, మిడసల మల్లికార్జునరావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, గుంటూరు సత్యనారాయణ, నూకతోటి శరత్‌బాబు, ఓరుగంటి ప్రసాద్, బీరం అరుణ, మహతి, తన్నీరు బాలాజీ, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# హద్దుమీరితే జైలుకెళతారు

## ఎస్ఐ నరసింహారావు

## ప్యాసింజర్ ఆటోవాహనదారులకు హెచ్చరించిన ఎస్సై



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 21)

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలమేరకు తురిమెళ్ల గ్రామంలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగే ఆటో వాహనదారులకు కంభం ఎస్ఐ నరసింహారావు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం ఆయన ఆటోలను ఆపి ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీరు మీ ఇష్టానుసారంగా మమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరు అనే విధంగా ప్రవర్తిస్తున్నారని, మంచిగా చెప్పినప్పుడు వినకపోతే కేసులు పెట్టక తప్పదు అంటూ కేవలం మీరు మీ స్వార్ధంకోసం ఎక్కువ డబ్బులు వస్తాయి అని ఇంత మందిని ఎక్కించుకుంటున్నారే పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే తరువాత ఎంతమంది భాదపడతారో తెలియదా అంటూ ఇకపై ఇలాగే ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కూడా కనీసం జాగ్రత్త అనేది లేకుండా ఒక్కరోజు కూలీ కోసం ఆశపడి ఎలాపడితే అలా ఇంతమంది ప్రయాణిస్తున్నారే పొరపాటున అధికలోడు వలన ఆటో అదువుతప్పితే మీ పరిస్థితి ఏమిటని ప్రతిరోజూ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా చూస్తూ కూడా ఎలా వెళ్ళగలుగు తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగి మీరు ఆసుపత్రుల పాలయితే ఇంట్లో మీకోసం ఎదురుచూస్తున్న మీ పిల్లల పరిస్థితి ఏమిటని, మీరు క్షేమంగా ఇంటికి చేరితేనే మీరు మీ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారని ఇకపై ఎప్పుడు ఇలా ప్రయాణించవద్దని ప్రయాణికులకు ఎస్ఐ నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# చండీఘర్‌లో గృహ పధకాల పై చర్చలు జరిపిన కమిటీ చైర్మన్ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం కేంద్ర పాలిత ప్రాంతం చండీఘర్ స్మార్ట్ సిటీలో మిగతా కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పధకాల అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం మరియు క్షేత్ర సందర్శన నిర్వహించారు. చండీఘర్ పట్టణ పరిపాలన, మునిసిపాలిటి, టౌన్ ప్లానింగ్, గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, ప్లానింగ్‌శాఖ, ఆర్థిక శాఖ, యన్‌బిసిసి, హడ్కో, సిపిడబ్లూడి, పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రతినిదులతో నిర్వహించిన సమావేశంలో స్మార్ట్ సిటీస్, అమృత్, స్వచ్ఛ్ భారత్ మిషన్లు, పలు కేంద్ర పధకాల పనితీరు, మునిసిపల్ శాఖల సామర్ధ్యం పెంపుదల, శిక్షణ, నిధుల, వనరులు అర్బన్ పట్టణాలలో నివాస నాణ్యత పెంపుదల అంశాల గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలలో పాల్గొన్న ప్రతినిధులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని సన్మానించారు. తదుపరి వారు కోరిన అన్ని సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.





# శ్రామిక వర్గ పోరాటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ లెనిన్ కు నిజమైన నివాళి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 21)




శ్రామిక వర్గ మొట్టమొదటి రాజ్య నిర్మాత, ప్రపంచ కార్మిక వర్గ శ్వాస కామ్రేడ్ లెనిన్ వర్ధంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం ఒంగోలులోని మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఓ పి డియర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటిగా శ్రామిక వర్గ విప్లవాన్ని విజయవంతం చేసి ప్రపంచానికి మార్క్సిజాన్ని రుచి చూయించిన వీరుడు కామ్రేడ్ లెనిన్ అన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో భారతదేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ముందుకు సాగాలని ఆయన కోరారు. సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ 1917లో మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో ప్రపంచంలోని దేశాలు జాతీయ విముక్తి పోరాటాలు కొనసాగించాలని ఆనాడు లెనిన్ పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదం అని ఈ సామ్రాజ్యవాదం అంటే ఆధిపత్యం అని, సామ్రాజ్యవాదం అంటే యుద్ధం అని, ఈ మట్టి కాల మహా రాక్షసిని కూకటివేళ్ళతో కూల్చివేయాలని లెనిన్ పిలుపునిచ్చారు. ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్ట్ రాజ్యాన్ని నెలకొల్పిన వీరుడు, ప్రపంచ కార్మిక శ్రామిక వర్గ శ్వాస కామ్రేడ్ లెనిన్ అని అన్నారు. లెనిన్ స్ఫూర్తితో భారతదేశంలో ఫాసిస్టు శక్తులను ఓడించి శ్రామిక వర్గ పోరాటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ లెనిన్ కు నిజమైన నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవతి సుబ్బారావు, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కొంగర నరసింహ, ఓ.పి.డి.ఆర్. జిల్లా కార్యదర్శి ఏ.ఎల్.ప్రసాద్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎం జార్జి, నాయకులు ఎం నరసింహారావు, మెడికల్ ఎల్పేర్ అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావు, ప్రజా విప్లవ రచయిత పిన్నిక శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు ఏ సలార్, ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, కార్మిక నాయకులు వి శివరావు, సోషల్ డెమొక్రటిక్ ఫోరం అధ్యక్షులు కత్తి కళ్యాణ్, గుంటూరు మస్తాన్ రావు బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్, రెడ్ స్టార్ నాయకులు కే రాజేంద్ర, వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## వ్యవసాయ అధికారి వెంకటేష్






(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 21)

మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 14 అంకెల నెంబర్ కలిగి ఉండాలని రైతులకు తెలియజేశారు. రాబోవు రోజుల్లో పిఎం కిసాన్, ఎరువుల పంపిణీ, విత్తనాల పంపిణీ తదితర పథకాలు రైతులకు అందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. అనంతరం గుండ్లసముద్రం గ్రామంలో పంట నమోదుకు సంబంధించిన సామాజిక తనిఖీకి వచ్చిన రికార్డులను క్షేత్ర పర్యటన చేసి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రఘు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించండి లేకుంటే కఠిన చర్యలు

## ప్యాసింజర్ ఆటో వాహనదారులకు హెచ్చరించిన ఎస్ఐ కే మాధవరావు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 21)

జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు హనుమంతునిపాడు స్థానిక బస్టాండ్‌లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి అత్యాశతో ప్రయాణికులను ఎక్కించుకొని మమ్మల్ని అడిగేవాడు లేడు అనే విధంగా ప్రవర్తిస్తున్న ఆటో వాహనదారులకు హనుమంతునిపాడు ఎస్ఐ కే మాధవరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీ పద్ధతి మారడం లేదని ఇకపై ఉపేక్షించేది లేదని కేవలం మీ అత్యాశతో పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకొని ప్రయాణిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తార ఇక పై మీ ధోరణి ఇలాగే ఉంటే కేసులు నమోదు చేస్తామని ఆటో వాహనదారులను హెచ్చరించారు. అలాగే ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకుంటే పొరపాటున అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రయాణీకుల కుటుంబాలు వీధినపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి జనసేన పార్టీ నాయకులు పర్యటన

## అక్రమ ఇసుక, అక్రమ రేషన్ బియ్యం, అక్రమ మట్టిలను జనసేన పార్టీ అడ్డుకుంటుంది

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 21)



మండలంలో మంగళవారం జనసేన పార్టీ నాయకులు పర్యటించారు. అతి తొందరలో పొన్నలూరు మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి జనసేన పార్టీ నాయకులు పర్యటించి గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుని, ఆ సమస్యలను తగిన అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది. ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక తరలించిన, అక్రమంగా రేషన్ బియ్యం తరలించిన, అక్రమంగా మట్టి తరలించిన జనసేన పార్టీ వారిని కచ్చితంగా అడ్డుకుంటుంది, కూటమి ప్రభుత్వానికి, మంత్రి స్వామి గారికి, దామచర్ల సత్య గారికి చెడ్డ పేరు తెస్తే ఎంతటి వారినైనా సరే జనసేన పార్టీ అడ్డుకుంటుంది అని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, పత్తిపాటి మాధవరావు, గోగన చిన్నబాబు, నల్లపు బ్రహ్మయ్య, బిరుదుల దానయ్య, ఖాజావలి, సుబ్రహ్మణ్యం నాయుడు, చిన్న, కోటేష్, యేసు బాబు, రమేష్, సురేష్, యేసోబు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com